# వరద దృశ్యం

-పుంజాల సుధాకర్

వరద ఉధృతమయింది.

ప్రకృతి బీభత్సంగా తయారయింది.

ఊళ్ళకు ఊళ్లే ఊడ్చుకుపోతున్నాయి.

వాతావరణ పరిశోధనా సంస్థ ఎప్పటికప్పుడు వివరాలు తెలియచేస్తూనే వుంది. హెచ్చరికలు అందుతూనే వున్నాయి.

ఆ హెచ్చరికలు రేడియోలు, టివీలు ప్రసారం చేస్తున్నాయి.

వార్తాపత్రికలు ప్రచురిస్తున్నాయి దృశ్యాలతో సహా!

అందరూ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని ఆ ఊళ్లో ఎత్తుగా ఉండే స్థలాల పైకి చేరారు అప్పటికే!

ఇళ్ల కప్పుల మీద, బలమైన ఎత్తయిన చెట్ల కొమ్మల మీద, డాబాల మీద జనం అంతా చేరారు.

రానురాను పెరుగుతున్న 'వరద' పరిస్థితి మరీ ప్రమాదకరంగా ఉందనిపిస్తోంది.

చుట్టూ జలమయం!

ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్న పశువులూ, మనుషులూ, చెట్లూ, వస్తువులూ ఎన్నో - ఎన్నెన్నో!!

నిజానికి ఆ ఊరు, చుట్టూ వున్న ఊళ్ళకంటే కాస్త ఎత్తులో వుండడం వల్ల, కొంత ఫరవాలేకపోయింది.

కానీ...

ప్రస్తుతం పరిస్థితి విషమిస్తోంది.

ప్రళయంలా ప్రకృతి బీభత్సం పుట్టిస్తోంది.

అప్పటికే--

వాళ్ళ కళ్ళ ముందే ఎన్నో శవాలు వెళ్ళిపోయాయి.

అంటే సుమారుగా చుట్టుపక్కల గ్రామాలు కొట్టుకు పోయాయన్నమాట!

అన్నం పొట్లాలు హెలికాప్టర్‌లోంచి పడిన తక్షణం బెల్లం చుట్టూ ఈగల్లా ముసురుకుంటున్న మనుషులు!!

అసమానతను అందరి ఆకలీ అణచివేస్తోంది మరి!

ఎవరి ఆకలి వారిది - దొరికిందే తడవుగా వీలై నన్ని ఎక్కువ పొట్లాలు లాక్కుని తింటున్నారు.

కొందరికి నాలుగైదు పొట్లాలు అందితే కొందరికి ఒక్కటీ అందడం లేదు.

మరి, మూడు రోజుల నుంచీ పస్తులే గదా!

అందరూ ఆశ్చర్యంగా చూస్తుండగానే, వరద మరీమరీ పెరగసాగింది.

ఒక్క అరగంటలో--

ఊరంతా ముంచేయడమే కాకుండా ఎత్తయిన స్థలాల వరకూ నీరు పొంగి పోసాగింది. ఉరకలతో ఉబికిపోసాగింది.

ఆ ఊరిలో--

అప్పుడే--

పశువులు కొట్టుకుపోసాగాయి.

చిన్నచిన్న చెట్లూ కొట్టుకుపోతున్నాయి.

గుడిసెలు మటుమాయం అవుతున్నాయి

వరదకు ఊరంతా 'జలమయం' అయిపోతుంటే నిస్తేజంగా, నిర్లిప్తంగా చూడడం తప్ప ఎవరు మాత్రం ఏమీ చేయగలరు? స్త్రీలు, పిల్లల హాహాకారాలు ఎక్కువ కాసాగాయి.

(60వ పేజీ తరువాయి)

ఆధునిక చిత్రకారుడి అర్థాతీత సృష్టిలా వున్నానా?
మా ఆవిడ, పిల్లలు ఆందోళన పూసిన ముఖాలతో
ఎప్పుడొచ్చారు... అంతా ఎవరీ జనం?
కాలపేటిక నిన్నటి అరలో దాగిన సంఘటన
స్మృతి దర్పణంలో ఇప్పుడు మసక మసగ్గా
కళ్ళు పూరేకుల్లా మెల్లగా విడుతున్నాయి.
ఏవో మాటలు.. గుసగుసలు సమ్మేళితంగా
దొంగలు పడి అన్నీ దోచారు.
వాళ్లు వెంబడిస్తే పడ్డట్టున్నారీయన
నయం, దెబ్బలతో ముగిసింది - అదృష్టం
శ్రీమతి వేనా ఈ మాటలు?
నాకు ధైర్యం వచ్చింది. ఆక్సిజన్ పూతలా
పొరపాట్న మరో ఫ్లాట్‌లో దూరాననుకున్నా
మా ఇంట్లోనే దొంగలు పడ్డారా?...
అన్నీ పోయినా ఫరవాలేదు.
పరువు మిగిలింది, జైలు తప్పింది
మతి మరుపు, మానసిక రోగం
ఎవరు దోచుకు పోగలరు?
అలాగే వుంది, భగవంతుడు దయాళువు! ■

పశువుల అరుపులు ప్రకృతి బీభత్స ధ్వనిలో కలిసిపోతున్నాయి.

ఎన్ని వస్తువులో చూస్తుండగా వెళ్ళిపోతున్నాయి.

కానీ --

ప్రస్తుతం

అందరికీ ప్రాణభీతి ఎక్కువ అయింది.

వారిలో ఎవరికీ ప్రాణాల మీద ఆశలు కనబడడం లేదు.

చూస్తుండగానే వణుకుతూ ఓ ముసలమ్మ చనిపోయింది.

అంతలోనే--

ఎత్తయిన తమ ఇంటికప్పు మీదకి ఎక్కి భయంగా కూర్చున్నారు

భీమయ్య, అతని భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఆరు నెలల పసికందు!!

వారితో పాటు మరికొంత మంది నుంచున్నారు.

ఆ ఇంటిని ఆనుకునే ఓ వేపచెట్టు కూడా వుంది.

అదింకా పెకలింపబడలేదు.

అప్పుడే --

వరద మట్టం పెరగడంతో ఇళ్ళన్నీ మునిగిపోతున్నాయి.

ఆ ఇంటి కప్పు చూస్తుండగానే జలమయం అవడంతోపాటు ప్రవాహ వేగానికి ఆ కప్పు మీదున్న జనం గొల్లున ఏడవసాగారు.

రొమ్ము బాదుకుంటూ ప్రవాహంలో కొట్టుకుపోయారు.

కొందరు మగాళ్ళు తెగించినా ఫలితం లేకపోయింది.

పిల్లలూ పెద్దలూ కలిపి ఇంటి కప్పు మీద నలభై మంది వరకున్నారు.

వాళ్ళలో అప్పుడే చిన్నపిల్లలు కొట్టుకు పోసాగారు.

వాళ్ళని చూస్తూ ఎవరూ ఏమీ చేయలేక పోయారు.

భీమయ్య భార్య, పిల్లలూ కూడా ఆ ప్రవాహంలో కొట్టుకుపోయారు.

భీమయ్య తన చేతికందిన వేపకొమ్మ పట్టుకొని ఎక్కేడు!!

అంతలో--

"నాన్నా మేం మునిగిపోతున్నాం... అమ్మా, మేం కొట్టుకు పోతున్నాం రా నాన్నా" భయంగా, గట్టిగా అరవసాగారు.

ఆఖరిగా - ఇక వారి చేతులే కనబడసాగాయి.

భీమయ్య కొమ్మమీంచి గభాలున వరదలోకి దూకాడు.

భార్యా పిల్లల్ని రక్షించుకోవాలనే తెగింపుతో దూకాడు.

సాధ్యమయినంత మట్టుకు ఈదాడు. గట్టిగానే ప్రయత్నించాడు.

కానీ --

అతడూ మునిగిపోయాడు. ■

## స్వాగతం పలుక...

తెగిన గాలి పటంలా
ఆలోచనా తరంగాలు
ఆకాశం వైపు ఎగిసిపడినట్లు
కఠిన స్వభావం వెనుక
దాగివున్నట్లు...
ప్రకృతి శోభను గాంచ
కళ్లులేని వాళ్ళు
రాతి శిల్పాన్ని తాకి
తన్మయత్వం పొందినట్లు...
ప్రతి ఒక్కరు మెచ్చ
పాట ద్వారా
పక్షులు పాటద్వారా జతకట్ట
ప్రయత్నించినట్లు....
మధురమైన
మందారాన్ని గ్రోలేందుకు
భ్రమరం
బంతిపూలపై వాలినట్లు...
సదా నా కోసం
పరితపించే
నీ మనసు...
నా చుట్టే ఉందని
ఇట్టే పసిగట్టా!
నీకు సాదరంగా
స్వాగతం పలుక...
నా హృదయ ద్వారాన్ని
తెరిచిపెట్టా!!

-దాస్యం సేనాధిపతి